# తెలంగాణలో భూకంపం..

నియోజకవర్గంలో స్వల్పంగా కంపించిన భూమి

పలు జిల్లాల్లో ఇదే ఇదే పరిస్థితి



2లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 5 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

- యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసాం
- 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- బస్టాండ్ వద్ద 4 ఎకరాల 31 గుంటల భూమి బస్ డిపో కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
- గుజరాత్ రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చర్చకు కేంద్ర మంత్రులు సిద్ధమా
- 66 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించాం
- పేదవాడికి విద్య ఉపాధి వస్తే ఒక తరం బాగు పడుతుంది
- పెద్దపల్లి జిల్లాలో నేడు డిపో ఏర్పాటు చేశాం, రేపు రామగుండానికి విమానాశ్రయం తెస్తాం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



## రాబోయే పదేండ్లలో కోటి మంది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం

**పెద్దపల్లి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలోనే యువ వికాసానికి ఇందిరమ్మ రాజ్యంలో బాటలు వేసామని, ప్రభుత్వ రంగం లోనే ఖాళీలు భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా మన యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ పై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కాల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గ సహచరులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగింది. యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపెల్లి జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు జిల్ల కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘన స్వాగతం పలికారు. పెద్ద కాల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా

మిగతా 2లో...

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్ 4 ప్రజాజ్యోతి:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు˘. జగిత్యాల పట్టణ 32 వ వార్డులో 10.5 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజ్ మరియు స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 32 వార్డులో 40 లక్షల పనులు ఇంకా మిగిలె ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత పట్టణం లో కాంట్రాక్టర్ లకు 5 కోట్ల బకాయిలు చెల్లించడం జరిగింది. జగిత్యాల పట్టణం లో కోట్ల లో అభివృద్ధి పనులకి నిధులు ఖర్చు చేశాం. కండ్లపల్లి, ముప్పాళ్ళ చెరువులో

మిగతా 2లో...

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ సెల్ డిఎస్పీ D.V రంగ రెడ్డి




**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 4 , ప్రజాజ్యోతి:**

సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సైబర్ సెల్ డి.ఎస్.పి డివి రంగారెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల

మిగతా 2లో...

## తెలంగాణలో భూకంపం..

**జమ్మికుంట, డిసెంబరు 04, ప్రజాజ్యోతి:**

తెలంగాణలో బుధవారం ఉదయం భూకంపం సంభవించింది.హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఉదయం 7.25 గంటల సమయంలో 3 నుండి 5 సెకండ్లు భూమి స్వల్పంగా కంపించింది. ఈ హఠాత్పరిణామంలో జనం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అసలు ఏం జరుగుతోందని తెలుసుకునే లోపే అంతా ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. ఇండ్లలో సెలుపులలో ఉన్న బొల్లు, ఇతర వంట సామగ్రి వస్తువులు ఒక్కసారిగా కింద పడ్డాయి..ఇళ్లు కదిలిపోతున్నట్లు అనిపించడంతో జనం బయటకు పరుగులు తీశారు. కళ్లు తిరుగుతున్నట్లుగా అనిపించడం, ఇళ్లలోని వస్తువులు పడిపోవడంతో ప్రజలు షాక్ కు గురయ్యారు.ముఖ్యంగా ములుగు జిల్లా మేడారం కేంద్రంగా భూకంపం సంభవించగా..రిక్టర్ స్కేల్ పై తీవ్రగా 5.3గా నమోదైంది. దాదాపు 20ఏళ్ల తరువాత తెలంగాణలో హఠాత్తుగా భూకంపం సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. మొదట ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్ల గూడెం మధ్య ఉన్న ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమిలోపల 40 కి.మీ లోతున భూకంపం వచ్చినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు తెలిపారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 రిక్టర్ స్కేలుపై భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పులేదని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు భయాందోళనకు గురికావొద్దని తెలిపారు. అలాగే పగుళ్లు ఉన్నటువంటి భవనాలు, పాత భవనాలల్లో ఉండకపోవడమే మంచిదని ఎంజీఆర్ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ సూచనలు చేశారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ D.V రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం OLX మోసాలు, APK ఫైల్ ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )



చేపలు వదలడం జరిగింది. రైతులకు ఏక మొత్తంలో 18 వేల కోట్లు రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బంధు కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయి. మహిళల కోసం 500 గ్యాస్, గృహాలకు ఉచిత కరెంట్, ఉచిత బస్ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జగిత్యాల పట్టణం నలువైపులా అభివృద్ధి చేయడానికి తన వంతుగా కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, ae అనిల్, కౌన్సిలర్ లు కుసరి అనిల్, పిట్ట ధర్మరాజు, పంబాల రాంకుమార్, జుంభర్తి రాజ్ కుమార్, కూతురు రాజేష్, నాయకులు కొలగని సత్యం, కూతురు శేఖర్, గట్టు రాజు, ప్రభాత్ సింగ్ ఠాకూర్, శ్రీరామ్ భిక్షపతి, పవన్ గౌడ్, చిట్ల మనోహర్, ఏనుగుల రాజు, వెంకన్న, కొండ్ర నర్సయ్య, బింగి రాజశేఖర్, మహేష్, కాముని బుచ్చయ్య, సిరికొండ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పదేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి... )




స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో యువతకి నైపుణ్యత అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కిమ్స్ హాస్పిటల్, లక్ష్యా సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, జీఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ ,అర్ బిందు ఫార్మా బ్లూ వీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డీ.ఈ.ఈ.టి ( డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ) ను ముఖ్య మంత్రి రేవంత్ ప్రారంభించారు. విద్యార్థులకు, యువకులకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను సీఎం ఆవిష్కరించారు. అనంతరం యువవికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో 2 పర్యాయాలు పాలించిన కేసిఆర్ హయాంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేసిఆర్ మాత్రం ఎకరం పొలంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం మాత్రం రైతులకు చెప్పలేదని, రైతాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకపోతే పోరాటం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యేను గత పాలకులు కరీంనగర్ జైల్లో బంధించారని సీఎం రేవంత్ గుర్తు చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు , మంత్రిగా శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టే నేడు జిల్లాకు 1024 కోట్ల మంజూరు అయ్యాయని ,రోడ్లు భవనాల శాఖ , సాగు నీటి పారుదల శాఖ, ఆర్టీసీ బస్సు డిపో వంటి అభివృద్ధి పనులు మంజూరు చేసుకున్నామని, స్థానిక నాయకుల ఇచ్చిన నివేదిక పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర బ్యారేజీ నిర్మించి ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాలకు సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలన, 10 నెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు గత ప్రభుత్వాలు ధాన్యానికి బోనస్ ఎందుకు ఇవ్వలేక పోయాయో ప్రజలు ఆలోచించాలని, అత్యధికంగా 2 లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపెల్లి జిల్లాలో ఉన్నారు, 95 శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55వేల 143 ఉద్యోగాలు భర్తీ చేసామని, హోం శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, గ్రూప్స్, రెవెన్యూ శాఖ పశ్చిమ వర్ధక శాఖ పంచాయతీ శాఖ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు, దేశ ప్రధాన మంత్రిగా 11 సంవత్సరాలు పని చేశారు, ఏ సంవత్సరమైనా గుజరాత్ రాష్ట్రంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చారా? చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు గత ప్రభుత్వం లక్షా 2 వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం ,నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా , కోయిల్ సాగర్ , ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, కాళేశ్వరం ఎలా ఉన్నాయో కేసిఆర్ చూడాలని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు చరిత్రలో ఎప్పుడూ లేనంతగా, ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66 లక్షల ఎకరాల్లో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి రికార్డు సృష్టించామని అన్నారు.★. గతంలో ఐకేపి కేంద్రాలు తెరవమంటే ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, వరి వేస్తే ఉరి వేసుకోవాలని అని కర్కషంగా చెప్పింది కేసీఆర్ కాదా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజ మద్దతు ధర తో పాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. ★★అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల 35 వేల మంది రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు స్వయం సహాయక సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళల ను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. గతంలో విశ్వవిద్యాలయాలను కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విశ్వ విద్యాలయాలో వీసి లను నియమించడమే కాకుండా 11 వేల టీచర్ల నియామకం పూర్తి చేసి మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలలో కూడా టీచర్లను ఏర్పాటు చేశాంమని, ప్రతి పేదవాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు డిగ్రీ కళాశాలలో పాలిటెక్నిక్ కళాశాలలో లేవో పరిశీలించి మంజూరు చేస్తామని, శాతవాహన విశ్వవిద్యాలయానికి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజ్ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నాం, 40 శాతం డైట్ చార్జిలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10 లక్షల మంది ఆడబిడ్డ ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్ల ఖర్చు పెట్టామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు గతంలో వరంగల్, రామగుండం ఆదిలాబాద్ కొత్తగూడెం లో విమానాశ్రయాలు తేలేదు, నేడు ప్రజా ప్రభుత్వం వాటి ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. 95 శాతం కులగణన పూర్తి చేసుకున్నాం, కెసిఆర్ ఎందుకు కుల గణన లలో పాల్గొనడం లేదో బీసీ సంఘాలు ప్రశ్నించాలని అన్నారు. రాజీవ్ గాంధీ మహిళలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించారు, మహిళలకు సముచితమైన స్థానం ఉండాలని అన్నారు. సిద్దిపేట జిల్లా లో కో-కోకోలా ఫ్యాక్టరీ ప్రారంభించాం, భవిష్యత్తులో మంథని ప్రాంతానికి మరో కోకోకోలా ఫ్యాక్టరీ తెస్తామని చెప్పారు. అంతకుముందు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ చేయూత

### బీఇడ్,డిఇడ్ అభ్యర్థులకోసం టెట్ ఉచిత కోచింగ్

### టిఎన్జిఓ ఫంక్షన్‌హాల్ లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి)**

విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమని ఈరోజు నుండి 30రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం సుకోవాలనికోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని,పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని వారి అభ్యర్తన మేరకు ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు,రాచమల్లరాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు,దొగ్గలి శ్రీధర్,సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేటలో పశు వైద్యశిభిరం

### 370 పశువులకు చికిత్స అందచేసిన యూనివర్సిటీ డాక్టర్లు,పశువైద్య విద్యార్థులు

**చొప్పదండి, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండలం రాగంపేటలో బుదవారం పి.వి.నరసింహారావు పశువైద్య విశ్వ విద్యాలయం, కోరుట్ల కళాశాల ప్రొఫెసర్లు,పశువైద్య విద్యార్థులు పశు వైద్య శిబిరం నిర్వహించారు.370 అవులు,గేదెలు, మేకలు, గొర్రెలకు చూడి నిర్ధారణ, పునరుత్పత్తి సమస్యలు, పొదుగు వాపు, గొర్రెలకు సర్రా వ్యాధిగాలి కుంటు టీకాలు ఇచ్చి చికిత్స అందచేయడమే కాకుండా మైక్రోస్కోప్ సహాయం తో అవసరమైన పశువులకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు నట్టల మందులు, గర్భస్థ మందులు బలవర్థక ఖనిజ లవణాల మిశ్రమం, గడ్డి మొక్కలు అందించి పశువుల పెంపకంలో రైతులకు మెలుకువలు తెలిపారు.రాగంపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన డాక్టర్ అంబిక , డాక్టర్రామకృష్ణలకు రాగంపేట తాజా మాజీ ఎంపీటీసీ బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జాతీయ సేవ పథకం సమన్వయ కర్తలు డాక్టర్ జి అంబిక, అధ్యాపకులు డాక్టర్ ఆనిల్ కుమార్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ విశాల్, 25 మంది వెటర్నరీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు, ఆర్నకొండ పశు వైద్యాధికారి సడిగే రామకృష్ణ, గోపాల మిత్ర శ్రీనివాస్, మామిడి రాజేశం గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పశువుల పెంపకం దార్లు, రాచకొండ లచ్చయ్య, దాడి భీమయ్య, దీకొండ లచ్చయ్య పాలమాకుల మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేటకు 108 అంబులెన్స్ మంజూరు

### ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల నాయకులు....హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు...



**కోనరావు పేట డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 108 అంబులెన్స్ ను మంజూరు చేయడంతో హర్షం వ్యక్తం చేసిన మండల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు.ఈసందర్భంగా మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నూతనంగా ఏర్పడిన మండలాలతోనైనా అభివృద్ధిలో పోటీపడలేక కోనరావుపేట మండల అభివృద్ధి మరుగునపడిందని ఆన్నారు.ఇన్నేళ్ళ చరిత్ర కలిగిన మండలానికి అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మండలం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అంబులెన్స్ మంజూరుకి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ లకు మండల నాయకత్వం,ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్ర రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్,గొట్టే రుక్మిణి, మానుక సత్యం,పల్లె రవీందర్, బైరగోని నందు గౌడ్,దేవరకొండ నరసింహాచారి, సదానందం,అవధూత శ్రీధర్, దర్ర రవి, మంగిలిపల్లి శంకర్ రాస రవీందర్ రెడ్డి, సదానందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్నుల పండువగా అభిషేక మహోత్సవం

**సుల్తానాబాద్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం అయ్యప్పస్వామి మూ ల విరాట్టుకు అర్చకులు రవీందర్ ఆచార్యుల సారధ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీపం, మహా నైవేద్యం, మహా హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనము గావించి అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్



**సుల్తానాబాద్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

పెద్దపల్లిలో జరుగుతున్నా ప్రజాపాలన నిరుద్యోగ విజయోత్సవ బహిరంగ సభ ఏర్పాటు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం. ఈవిషయాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతునొక్కుతూ.. పెద్దపల్లిలో జరుగుతున్న కాంగ్రెస్ బహిరంగసభకు ముందు అర్ధరాత్రి సుల్తానాబాద్ బిజెపి నాయకులను, ఎబివిపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమముగా అరెస్ట్ చేయడం జరిగింది. సుల్తానాబాద్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు మాట్లాడుతూ.. బిజెపి నాయకులను అక్రమ అరెస్ట్ లు చేసి నాయకులపై కేసులు నమోదు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంనికి సిగ్గుచేటు అని, అక్రమ అరెస్ట్ లకు భయపడే సమస్యే లేదని వచ్చే ఎన్నికలలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఎలవేని తిరుపతి ఓ బిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిట్టవేని సదయ్య, బిజెపి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బొట్టు శేకర్ మాస్టర్, ఏబీవీపీ నగర కార్యదర్శి మెరుగు సిద్దార్థ, పట్టణ జాయింట్ సెక్రెటరీ పెరుక వినయ్ ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఫలించిన రామడుగు బిజెపి నాయకుల కృషి

### బిజెపి నేత మేకల ప్రభాకర్ యాదవ్

**చొప్పదండి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి):**



రామడుగు మండలం షా నగర్ నుండి కొత్తపెల్లి వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలన్న మండల బిజెపి నాయకుల కృషి ఫలించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. మండల బిజెపి నాయకులు మంగళవారం ఎస్ ఇ కార్యాలయాన్ని ముట్టడించారని, వెంటనే పనులు పూర్తి చేయకుంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారని పేర్కొన్నారు. బిజెపి పోరాట ఫలితంగా అధికార యంత్రాంగం దిగి వచ్చి పనులు ప్రారంభిస్తామని చెప్పారని తెలిపారు. అధికారులు బుధవారం యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారని తెలిపారు. ఇది ప్రజల విజయమని, ప్రజల పక్షాన ఎంతవరకు అయినా బిజెపి పోరాటం చేస్తుందని ప్రభాకర్ యాదవ్ అన్నారు.

## గుమ్లాపూర్, సాంబయ్యపల్లి గ్రామాల్లో పశువైద్యశిబిరాలు



**చొప్పదండి, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి ):**

చొప్పదండి మండలం గుమ్లాపూర్, సాంబయ్యపల్లి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా నిర్వహించిన శిబిరాల్లో పశువులను పరీక్షించి వివిధ రకాల వ్యాధులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో చొప్పదండి మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ఏడి వినోద్ కుమార్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి, గుమ్లాపూర్ డైరీ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి రఘుపతి రెడ్డి, కాలేజీ ప్రొఫెసర్లు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రియాంక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శకార, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సందీప్, డాక్టర్ సురేష్, పాల కేంద్రం అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, కార్యదర్శి బండారి అనిల్, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి సత్యలక్ష్మి , వెటర్నరీ సహాయకులు రాము, గోపాలమిత్ర సూపర్వైజర్ జానీ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించడంతో లక్ష జరిమానా విధింపు



**జగిత్యాల డిసెంబర్ 4 ప్రజాజ్యోతి**

జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇదునూరి చందు పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందర ఒక సంవత్సరకాలానికిలక్షరూపాయలకుబైండోవర్ చేయగా, అతనుబైండోవర్ ను అతిక్రమిస్తు మళ్ళీ గుడుంబా అమ్మడంతో అతనిపై కేసు నమోదు చేసి జగిత్యాల రూరల్ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో అతనికి 1,00,000 (లక్షరూపాయలు )జరిమానా విధించడం తో ఈరోజు ఇదునూరి చందు లక్ష రూపాయలు చలానా కట్టి ఆ రసీదు ను ఎక్సైజ్ సీఐ సర్వేష్‌కు అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ మాట్లాడుతూ జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం, అమ్మడం, రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం కప్ క్రీడల నిర్వహణపై సమావేశం

**కొడిమ్యాల,డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి ):**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సీఎం కప్ 2024 మండల స్థాయి కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం కప్ నిర్వహణపై ఎంపీడీఓ స్వరూప అధికారులకు పలు సూచనలు చేశారు.గ్రామ పంచాయితీ స్థాయిలో ఈ నెల 7,8 తేదీల్లో,మండల స్థాయిలో 10 నుండి 12 తేదీల్లో,జిల్లా స్థాయిలో 16 నుంచి 21 తేదీ వరకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.ఆయా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆన్లైన్లో దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, నోడల్ అధికారి వెంకటస్వామి, ఎస్జిఎఫ్‌గేమ్స్ సెక్రటరీ బూట్లరాజమల్లయ్య,వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వ్యాయమ ఉపాధ్యాయులు,గ్రామ సెక్రటరీలు పాల్గొన్నారు.



# అంగారిక టౌన్ షిప్ లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

### మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి )**





తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీ పరిధిలోని అంగారిక టౌన్ షిప్ లో నివాసయోగ్యానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.అంగారక టౌన్ షిప్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రామకృష్ణకాలనీ గ్రామంలోని అంగారక టౌన్ షిప్ లో శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ నిధులతో గ్రావెలింగ్ పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూమిని వేలం పాట ద్వారా ప్రజలకు విక్రయించినప్పటికీ ఇక్కడ సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. ప్రస్తుతం అంతర్గత రోడ్ల కోసం గ్రావెలింగ్ పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని వసతులు కల్పిస్తామని అన్నారు.సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ టౌన్ షిప్ అభివృద్ధికి రూ.20 కోట్ల నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, అంగారికా టౌన్షిప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# శాతవాహనలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం స్థాపించిన ఉపకులపతి ఆచార్య ఉమేష్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి )**




శాతవాహన విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో శాతవాహన విశ్వవిద్యాలయ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆచార్య ఏం.వరప్రసాద్, రిజిస్ట్రార్ శాతవాహన విశ్వవిద్యాలయం అధ్యక్షత వహించి విద్యార్థులకు తమ తరగతులతో పాటు ప్రత్యేక మెలుకువలు నేర్చుకోవాలని వాటితో మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, కీలకోపన్యాసాకునిగా ఆచార్య దామోదర్, ఉపకులపతి చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విచ్చేశారు.ముఖ్య అతిథి ఉపకులపతి ఆచార్య ఉమేష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థుల కొరకు నైపుణ్య అభివృద్ధి కోసం, ఉద్యోగానికి అనుగుణంగా నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఈ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించడం జరుగుతుందని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కీలక ఉపన్యాసం ఇచ్చిన ఆచార్య జి దామోదర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్య ఆవశ్యకత తెలుసుకొని తమను తాము తమ భవిష్యత్తును చేజేతులారా నిర్మించుకోవడానికి ఇలాంటి నైపుణ్య కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వీటిని పూర్తిగా విద్యార్థులు వినియోగించుకోవాలని తమ తల్లిదండ్రుల ఆశయాలను, విశ్వవిద్యాలయ పేరును ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ జాఫర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరి కాంత్,ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఈమనోహర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ శిక్షకులు డి విజయప్రకాష్,డా.ప్రదీప్‌రాజ్,డా మనోజ్ కుమార్, హరికృష్ణ,వివిధ విభాగాల ఆధిపతులు, విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఐసీఎంలో చట్టబద్ధమైన,పాక్షిక న్యాయపరమైన విధులపై సదస్సు

**చిగురుమామిడి డిసెంబర్ 04(ప్రజాజ్యోతి )**

ఐసిఎం,భారత ప్రభుత్వం ఆవరణలో జరిగిన ఒకరోజు సదస్సులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సహకార జిల్లా అధికారులు,జిల్లా సహకార ఆడిట్ ఆఫీసర్స్ హాజరైనట్లు డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి, వర్క్ షాప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.దీప ప్రజ్వలన చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ రాజేశ్వరరావు ప్రారంభించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ ఒకరోజు రాష్ట్ర స్థాయి సదస్సుని సహకార శాఖ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గణేషన్ ఐసిఎం డైరెక్టర్ చెప్పడం జరిగినదాన్నారు.ఈ రాష్ట్ర సదస్సులో బి.ఎస్ తాజ్ జీవన్ కుమార్ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ జిల్లా న్యాయమూర్తి రిటైర్డ్ రాజేశ్వర రావు సీనియర్ న్యాయవాది తెలంగాణ హైకోర్టు,ఎమ్వెం.కట్ దివాకర్ సీనియర్ న్యాయవాది తెలంగాణ హైకోర్టు వక్తలుగా హాజరైనట్లు తెలిపారు.లీగల్ శిక్షణలు, ప్రత్యేక లీగల్ సెల్స్, రికార్డులను బలోపేతం చేయడం,డాక్యుమెంటేషన్, సమయపాలనకు కట్టుబడి ఉండటం,ఆవర్తన సమీక్ష మరియు జవాబుదారీ విధానం వంటి అంశాలు పటిష్ట వంతం చేయలని వక్తలు సూచించారు.డాక్టర్ శ్రీనివాస్ వర్క్ షాప్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టుకి సంబంధించిన న్యాయవాదులు, రిటైర్డ్ జడ్జెస్ పాల్గొన్నారని, సహకార చట్ట పరమైన, న్యాయ పరమైన వివిధ కీలక అంశాల పై సమగ్ర మైన చర్చలు జరిగినట్లు,అధికారులు అడిగిన క్షేత్ర




స్థాయిలో ఉన్న,ఎదురవుతున్న సమస్యల పై న్యాయపరమైన పరిష్కార మార్గాలను న్యాయవాదులు వివరించడం జరిగిందని డాక్టర్ యస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్ చెప్పారు.ముగింపు కార్యక్రమంలో శ్రీ జి శ్రీనివాసరావు అడిషనల్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముఖ్యఅతిథి కీలోకోపన్యాసం చేస్తూ సహకార సంఘముల పటిష్టతలో సుపరిపాలన జవాబుదారీతనం కీలకమని మరీ ముఖ్యంగా చట్టబద్ధమైన మరియు పాక్షిక న్యాయపరమైన విధుల్లో పూర్తి అవగాహన అధికారుల సమర్థత చాలా కీలకమని చెప్పడం జరిగినదన్నారు.

# వరుస దొంగతనంలో ముగ్గురు దొంగలు అరెస్ట్

### వాహన తనిఖీలో దొంగలను పట్టుకున్న.. సీఐ నిరంజన్ రెడ్డి.

**మెట్ పల్లి, డిసెంబర్ 4, ప్రజాజ్యోతి:**

వరుస దొంగతనంలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మెట్పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లాపూర్ మండల కేంద్రంలో నవంబర్ నెలలో రెండు షెటర్లను పగలగొట్టి సుమారు 34 తులాల వెండిని దొంగిలించి పారిపోయినారు. మరో సంఘటన ముత్యంపేట గ్రామ శివారులో వ్యవసాయ భూమి వద్ద హార్వెస్టర్ యొక్క పనిముట్లను దీని విలువ 30 వేల రూపాయలు సామాన్లను దొంగలించి పారిపోయి నారు. మరియు ఇటీవల మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బుక్కరాజేశం ఇతను లేని సమయం లో ఇతని యొక్క ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంటి లో గల బీరువా లో నుండి సుమారుగా




10,000 రూపా యలు దొంగలించి పారిపోయినారు. పోలీసులు మంగళ వారం నుండి వాహనా తనిఖీ చేపట్టే కార్యక్రమంలో బుధవారం ముత్యం పేట వద్ద ఒకే బైకుపై ముగ్గురు అను మానాస్పదంగా కనిపించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు. వీరి వద్ద హార్వెస్టర్ సంబంధించిన పనిము ట్లను, పట్టా గొలుసు లను అమ్మి సొమ్ము చేసుకుందామని నెపంతో మెట్పల్లి వైపు వస్తుండగా పోలీసుల తనిఖీలా చిక్కిన్నారు. ఇట్టి వరుస దొంగతనంల కు పాల్పడిన గాండ్ల



మైపాల్, ఎన్నాల సాయికుమార్, క్రోల రాకేష్‌లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చారు, వీరు వద్ద నుండి నగదు పది వేల రూపాయలు, ఐదువేల రూపాయ ల విలువగల వెండి పట్టగొలుసులు మరియు 30 వేల రూపాయల హార్వెస్టర్ యొక్క పనిముట్లు ను కోర్టులో డిపాజిట్ చేశామని పోలీసులు తెలిపారు. ఇట్టి సమావేశంలో మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుష్ప2 చిత్రానికి థియేటర్ ని ప్లెక్సీ లతో అలంకరించిన అభిమానులు

**జమ్మికుంట, డిసెంబర్04, ప్రజాజ్యోతి:**

అల్లు అర్జున్, సుకుమార్ ల కాంబోలో రూపొందిన పుష్ప 2 సినిమాకి జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో అల్లు అర్జున్ అభిమానులు భారీ ప్లెక్సీ ఏర్పాట్లు చేశారు..తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోల అనుమతితో పుష్ప 2 మొదటి రోజు వసూళ్లు రికార్డ్ స్థాయిలో నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి...బాహుబలి 2 స్వీకవెల్ సినిమా తర్వాత ఇప్పటి వరకు ఇంత క్రేజ్ ఏ సినిమాకి రాకపోవడం గనర్హం..ముఖ్యంగా శ్రీలీల అల్లు అర్జున్ సాంగ్ తో థియేటర్లు దద్దరిల్లే అవకాశం ఉందని అభిమానులు ఉత్సాహం చూపుతున్నారు.. జమ్మికుంట పట్టణ ప్రాంతంలోనే ఒక్కొక్క టికెట్ ధర ఆన్ లైన్ లో 340 రూపాయలు ఒక్క టికెట్ ఉంది..అయినప్పటికీ అన్ని బుకింగ్ అయ్యాయి..ఇక హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి పెద్ద పట్టణాలలో టికెట్ రేట్ ఇంకా బగ్గుమంటున్నాయి..పుష్ప 2 చిత్రం విడుదలైనాక ప్రేక్షకులను ఏ విధంగా అలరించనుందో



చూడాల్సిందే..

# విద్యార్థులు స్కాలర్ షిప్ లకై దరఖాస్తులు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి






**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రంలోని IDOC సమావేశ మందిరంలో బుధవారం గౌతం రెడ్డి,అదనపు కలెక్టర్ (LB) ఆద్వర్యంలో జిల్లాలోని అన్నికళాశాలల ప్రిన్సిపాల్ లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన స్కాలర్షిప్ గురించి (G .OMS No 6) అవగాహన కల్పించడం జరిగింది. మొదటగా విద్యార్థులు తమ ఆధార్ కార్డు ను SSC లో ఉన్నవిధంగా పేరు మార్చుకుని, ఆ తర్వాత బయోమెట్రిక్ అతెన్టికేషన్ చేస్కొని, epass లో విద్యార్థులు నమోదు చేయాలని. అలా చేసినా ఫామ్స్ ని కళాశాలల ప్రిన్సిపాల్స్ వెరిఫికేషన్ చేసి జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారికి సమర్పించాల్సి ఉంటుంది అన్నారు. ఈ విద్యసంవత్సరం నుంచి విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లో నేరుగా స్కాలర్షిప్ అమౌంట్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు స్కాలర్షిప్ అప్లై చేయడానికి 31 – 12 – 2024 చివరి తేది ఉన్నందున ఆలోపు అందరూ 100 శాతం అప్లై చేయాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్ , జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీమతి సునీత,SKNR కళాశాల ప్రిన్స్పాల్ అశోక్, ఇంటర్మీడియట్ విద్య అధికారి నారాయణ మరియు జిల్లాలోని ఇతర ప్రిన్సిపాల్స్ పాల్గొనడం జరిగింది.

# అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీజీవో జిల్లా నూతన కమిటీ

**జగిత్యాల బ్యూరో డిసెంబర్04 ప్రజా జ్యోతి:**

నూతనంగా ఎన్నికైన TGO జగిత్యాల సభ్యులందరూ జగిత్యాల జాయింట్ కలెక్టర్ గౌతమ్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుకూరి రవిబాబు అసోసియేట్ అధ్యక్షులు అరిగెల అశోక్ ఉపాధ్యక్షులు విజయేందర్ కిరణ్ కుమార్ లావణ్య కోశాధికారి గణేష్ సభ్యులు రచన తదితరులు పాల్గొన్నారు



# మరో యుద్ధానికి మాదిగలు సిద్ధం కావాలి

★ కమిటీలు,కమీషన్ల పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

★ ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల జేఏసీ ఏర్పాటు



**కొడిమ్యాల,డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి ):**

మరో యుద్ధానికి మాదిగలు సిద్ధం కావాలని మాదిగ సామాజిక వర్గ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని బుధవారం రోజున మాదిగ సామాజికవర్గం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఎస్సివర్గీకరణసాధనకోసం 30సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న సందర్భంగా,ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ అమలు కొరకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.తీర్పును గౌరవిస్తూ గౌరవముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాదాపు ఐదు నెలలు గడుస్తున్న కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఎస్సి వర్గీకరణ సాధించుకోడానికి రాజకీయ పార్టీలకు,కుల సంఘాలకు అతీతంగా మాదిగలంత ఏకమై మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.మండల గౌరవ అధ్యక్షులుగా సురుగు శ్రీను(జగన్),మండల అధ్యక్షులుగా పర్లపల్లి ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు దుమాల నర్సయ్య,దోమకొండ నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శిగా సురుగు శ్రీనివాస్,నేరెళ్ళ మహేష్,పర్లపల్లి ప్రభుదాస్,పర్లపల్లి ఆనందం మండల ప్రచార కార్యదర్శి గా ఎలాగుర్తి రవి,కార్యదర్శిగా కొత్తురి స్వామి, సహాయ కార్యదర్శి గా రొడ్డ శరత్,ఈదురు మహేష్,జాలిగేపు శేఖర్, కడగండ్ల అంజయ్య,కొల్లపురం రమేష్,సమల్ల అంజయ్య,కోశాధికారి రామంచ లక్ష్మణ్ చిట్యాల స్వామి,కార్యదర్శి దుబ్బాక నారాయణ,కట్ల చిరంజీవి,లింగాల అజయ్,పెంట రాజయ్య, మ్యాక రఘుపతి,దుబ్బాక అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఖని లో బిఆర్ఎస్ నిరసన దీక్ష




**గోదావరిఖని, డిసెంబర్ 4(ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆందోళనకు దిగింది.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధాల హామిలతో అధికారంలోకి వచ్చిందని,హామిలు అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు లు చేస్తుందని విమర్శించారు.అరెస్టులకు భయపడేది లేదని, ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చే వరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపు అయులయ్య యాదవ్, ఎన్.మారుతి,బొడ్డుపల్లి శ్రీనివాస్,జక్కుల తిరుపతి,పిల్లి రమేష్,జడ్సన్,సట్టు శ్రీనివాస్,కుడుదుల శ్రీనివాస్,దాసరి అనంద్,కొడి రామకృష్ణ,సారయ్య,జిట్టవేన ప్రశాంత్, ఆవునూరి వెంకటేష్,ఓదేలు పాల్గొన్నారు.దీక్ష ప్రారంభం కాగానే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను పోలీసులు అరెస్టు చేశారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన దీక్షను కొనసాగించారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

–గ్రామాల అభివృద్దే లక్ష్యం

–మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల,డిసెంబర్ 04,(ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి గ్రామంలో 47 లక్షలతో నిర్మించ తలపెట్టిన కల్వర్టు,కొండాపూర్ గ్రామంలో 20లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణానికి బుదవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఎంపిడివో స్వరూప,పీఆర్ ఏఈ చంద్ర శేఖర్,నాయకులు నారాయణ,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,అజయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గా చల్లూరి రాహుల్



**జమ్మికుంట, డిసెంబర్04,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 2 నెలల క్రితం ఆన్ లైన్ ద్వారా యూత్ కాంగ్రెస్ నాయకుల ఎన్నికలు నిర్వహించారు.. అందులో ప్రజాస్వామ్యబద్ధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా 28 మంది పోటీ చేయాగ ఆ ఎన్నికలు ఫలితాలు యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ బుధవారం విడుదల చేయగా 3228 ఓట్లతో చల్లూరి రాహుల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా గెలుపొందారు.... ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కి,టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ కి నాయకులకు కార్యకర్తలకు, ఆ శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షుడిగా గైకోటి రాజు



**ఇల్లందకుంట, డిసెంబర్04,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 2 నెలల క్రితం ఆన్ లైన్ ద్వారా యూత్ కాంగ్రెస్ నాయకుల ఎన్నికలు నిర్వహించారు.. అందులో యూత్ కాంగ్రెస్ ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షుడిగా గైకోటి రాజు ఎన్నికయ్యారు.మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన యువనేత యూత్ కాంగ్రెస్‌లో కీలకంగా వ్యవహరించగా,మండల ఉపాధ్యక్షుడిగా బుధవారం ఎన్నికయ్యారు... పోటీలో తనకు మద్దతు తెలిపి తనను ఉపాధ్యక్షుడిగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ,కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు గైకోటి రాజు పేర్కొన్నారు.

## జాతి పీత గాంధీ తాత కు అవమానం

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**జగిత్యాల అర్బన్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి:** మంచి నీళ్ళు బావి వద్ద గల గాంధీ తాత విగ్రహం చెయ్యి విరిగి కట్టే లేకుండా వున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం .గత కొంతకాలంగా గాంధీ తాత చేతకు కర్ర లేకుండానే ఉన్నప్పటికీ చెయ్యి గుర్తు తెలియని వ్యక్తులు , ఇప్పటికైనా సమాధి అధికారుల స్పందించి జాతిపిత గాంధీ మనకి చేతిలో కర్ర చెయ్యి బాగు చేయించాలని కోరుతున్నారు.

# బంగ్లాదేశ్ హిందువుల కోసం కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక

**కరీంనగభారీ ర్యాలీ... కలెక్టరేట్ ఎదుట నిరసన..**

**బంగ్లాదేశ్లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు..?**

**హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణదాస్ ను జైల్లో వేయడం అన్యాయం..**

**వరదలోస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టినోళ్ల పై దాడులు చేయడం ఏం సంస్కృతి...?**

**బంగ్లాదేశ్ హిందువులపై వెంటనే దాడులు ఆపాలి... హిందువులకు రక్షణ కల్పించాలి...**

**నిరసన కార్యక్రమం సందర్భంగా పీఠాధిపతులు, హిందూ ఐక్య వేదిక నేతల వ్యాఖ్యలు..**





**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 04, (ప్రజాజ్యోతి)** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన అశేష హిందూ జన సమూహంతో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణదాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజురోజుకీ అధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు, వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణదాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు. బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్య వేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా.రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనకసనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## యువవికాస భారీ బహిరంగ సభకు తరలి వెళ్లిన వొడితల సైన్యం

**ఇల్లందకుంట,డిసెంబర్04,ప్రజాజ్యోతి:** పెద్దపల్లి జిల్లాలో బుధవారం మధ్యాహ్నం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువ వికస బహిరంగ సభకు ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు వొడితల సైన్యం భారీ సంఖ్యలో హాజరైనట్లు కురిమిండ్ల చిరంజీవి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు,రైతులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో సిరిసేడు నుండి పాల్గొనట్లు తెలిపారు...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన పదినెలలో సుమారు యాభై ఐదు వేల పైచిలుకు ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందన్నారు..



# విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల టౌన్ డిసెంబర్ 04 ప్రజా జ్యోతి:** జగిత్యాల పట్టణంలోని 12 వ వార్డు ఉప్పరిపేట్ లో దాసాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ పూజలో పాల్గొని దర్శించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి గారు మాజీ కౌన్సిలర్ సరిత రమేష్ రావు గారు కౌన్సిలర్ నక్క జీవన్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు రమణ రావు జమాలకర్ రావు వినయ్ రావు గిరిధర్ రమేష్ బాబు ఆలయ కమిటీ సభ్యులు భగవంత రావు భూమా రావు విద్యాసాగర్ రావు కిషన్ రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.